బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్

అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పలు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఆశయ సాధనకు కృషిచేయాలి

- అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మొలచింతపల్లిలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. విగ్రహాలు పెట్టడం కాదు ఆయన సిద్ధాంతాలను ఆచరించాలన్నారు.
- కొల్లాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి, మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావుతో పాటు పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.
- కల్వకుర్తిలోని పాలమూరు చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పూలమాల వేసి నివాళి అర్పించారు.

విగ్రహావిష్కరణ..

ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేడ్కర్ అని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్నముద్దునూరులో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడని అన్నారు.

– 'సాక్షి' నెట్‌వర్క్


పెంట్లవెల్లిలో కాంగ్రెస్ నాయకులు


నాగర్‌కర్నూల్‌లో బీజేపీ నాయకులు


ఉప్పునుంతల ఎంపీడీవో కార్యాలయం వద్ద..


లింగాలలో కాంగ్రెస్ నాయకులు


అచ్చంపేటలో నివాళి అర్పిస్తున్న న్యాయవాదులు


కొల్లాపూర్‌లోని ఏరియా ఆస్పత్రిలో ..


వెల్దండ మండలం చెర్కూర్‌లో గోలి శ్రీనివాస్‌రెడ్డి


కోడేరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు


తిమ్మాజిపేట మండలంలో గుమ్మకొండలో..


ఊర్కొండలో...


నాగర్‌కర్నూల్‌లో సీపీఎం నాయకులు


తాడూరులో వివిధ సంఘాల నాయకులు


చారకొండలో..


బిజినేపల్లి మండలం మమ్మాయిపల్లిలో..


మొలచింతలపల్లిలో విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి


మన్ననూర్‌లో...


కల్వకుర్తిలో నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, తదితరులు


అచ్చంపేటలో భారీ ర్యాలీ..


కల్వకుర్తి : వేపూర్‌లో..


దోమలపెంటలో..


బిజినేపల్లిలో నివాళి అర్పిస్తున్న ముస్లిం యువత


నాగర్‌కర్నూల్ బైక్ ర్యాలీ..


చిన్నముద్దునూరులో మాట్లాడుతున్న నాగం

క్లుప్తంగా

ఉమామహేశ్వరంలో రిటైర్డ్ ఏఎస్పీ పూజలు



అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో శుక్రవారం రిటైర్డ్ ఏఎస్పీ యాదయ్య ప్రత్యేక పూజలు చేశారు. పాపనాశిని గుండం వద్ద పుణ్య స్నానమాచరించి గణపతిపూజ, అమ్మవారికి కుంకుమార్చన, శివుడికి అభిషేకాలు చేశారు. ఆలయ సిబ్బంది ఆయన్ను ఘనంగా సన్మానించారు. యాదయ్య అచ్చంపేట సీఐగా, నాగర్‌కర్నూల్ డీఎస్పీగా, ఏఎస్పీగా విధులు నిర్వర్తించారు. నల్లమల ప్రాంతంలో పోలీసు శాఖలో ఎంతో కీలకంగా పని చేశారు. అచ్చంపేటలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

కల్వకుర్తివాసికి సత్కారం



కల్వకుర్తి రూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వ గ్రంథాలయాల్లో అంబేడ్కర్ జీవిత చరిత్రతో పాటు ఆయన జీవితంపై కవిత్వం, రచనా పోటీలు నిర్వహించారు. కల్వకుర్తికి చెందిన కవి రఘురాములు గౌడ్‌కు జిల్లా స్థాయి అవార్డు లభించింది. అంబేడ్కర్‌పై కవితా గానం చేసినందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్‌కుమార్, గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, రఘురాములు గౌడ్‌కు జ్ఞాపిక అందజేసి శాలువాతో సత్కరించారు.

ర్యాలీని విజయవంతం చేయండి




కల్వకుర్తి రూరల్: కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఈ నెల 16న నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్ఈయూ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకుర్తిలో డివిజన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ర్యాలీకి ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి వినతి అందజేశారు. సైదులు, రాజేందర్, మహేశ్, సత్యనారాయణ, హరీశ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మోసపూరిత హామీలపై ప్రజా చైతన్యం



కల్వకుర్తి రూరల్: నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం మోసం చేస్తుందని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసేందుకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను అన్ని గ్రామాల్లో అతికించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.

బీఆర్ఎస్ కార్యకర్తపై చర్యలు తీసుకోవాలి



లింగాల: అచ్చంపేటలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడి సందర్భంగా వార్తా సేకరణకు వెళ్లిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులపై దురుసుగా మాట్లాడి మీడియాను అవమానపర్చిన బీఆర్ఎస్ కార్యకర్తపై తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు సలేశ్వరం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సంఘటన విషయంలో మీడియా మిత్రులు పోలీసులకు ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా.. నేటి వరకు ఎలాంటి స్పందన లేదన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసి అవమాన పర్చిన బీఆర్ఎస్ వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నవీన్, యాదయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే పేదలకు భరోసా

లింగాల: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ పాలనలోనే పేదల బతుకులకు భరోసా లభించిందని అచ్చంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మోపతయ్య అన్నారు. టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని లింగాల, సూరాపూర్ గ్రామాల్లో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు టీడీపీ సభ్యత్వం స్వీకరించారు. రాజశేఖర్‌రావు, కాశన్న, పాండు పాల్గొన్నారు.

ఆహార భద్రత కార్డులకు ఎదురుచూపులు

- అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
- సంక్షేమ పథకాలకు దూరమవుతున్న లబ్ధిదారులు

కోడేరు: పేదలకు కొత్త రేషన్‌కార్డుల జారీ ఎండమావిలా మారింది. ఇతర సంక్షేమ పథకాలకు లబ్ధిదారులు దూరమవుతున్నారు. అనేక ఇబ్బందులకు గురవుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని కొత్తకార్డుల కోసం దరఖాస్తులు చేసి సంవత్సరాలు గడుస్తున్నా.. నేటికి కార్డులు అందడంలేదని వాపోతున్నారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలకు రేషన్ దుకాణాల ద్వారా రాయితీలపై సరుకులు అందిస్తున్నారు. నూతన రేషన్‌కార్డులకు దరఖాస్తులు చేసుకున్న వారు.. పేర్లలో మార్పులు, తదితర వాటి కోసం దరఖాస్తులు చేసుకుని ఎదురుచూస్తున్నారు. అధికారులు మాత్రం డీఎస్‌ఓ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్నాయని చెబుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే

ప్రస్తుతం అధికారులు నూతనకార్డుల కావడం లేదని తెలియజేశారు. ఏడాది కిందట నూతన రేషన్‌కార్డుల కోసం అప్రోల్ వచ్చింది. ఆ సమయంలో అధికారులు లబ్ధిదారులకు కార్డులు మంజూరు చేయకపోవడంతో అధికారుల తీరుపై లబ్ధిదారులు మండిపడుతున్నారు. ఇప్పటి వరకు రేషన్‌కార్డులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పెండింగ్‌లోని రేషన్‌కార్డుల లబ్ధిదారులకు కార్డులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

దరఖాస్తు చేసుకుని రెండేళ్లు..

తమ కార్డులో నా కుమార్తె పేరు ఎక్కించేందుకు రెండేళ్ల కిందట మీసేవలో దరఖాస్తు చేసి తహసీల్దార్ కార్యాలయంలో కాగితాలు ఇచ్చాను. ఇప్పటి వరకు పేరు ఎక్కలేదు. అధికారులు మాత్రం అప్పుడు, ఇప్పుడు అంటూ కాలం గడుపుతున్నారు.

– స్వప్న, కోడేరు

ఎలాంటి ఆదేశాలు రాలేదు..

కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసిన వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

– మల్లికార్జున్‌రావు, తహసీల్దార్


కోడేరులో బయోమెట్రిక్ ద్వారా సరుకులు తీసుకుంటున్న లబ్ధిదారులు

ముస్లింలకు ఇఫ్తార్

కల్వకుర్తి రూరల్: మండలంలోని తర్నికల్‌లో ముస్లిం మైనార్టీలకు ఎంపీటీసీ వరలక్ష్మీ పవన్ కుమార్‌రెడ్డి శుక్రవారం ముస్లింలకు ఖర్జూర పండ్లు పంపిణీ చేశారు. పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు.

దోమలపెంట(అచ్చంపేట): రంజాన్ మాసం పురస్కరించుకుని ఉపవాసాలుంటున్న ముస్లింలకు శుక్రవారం స్థానిక ఎంపీటీసీ బి.మల్లిఖార్జున ఇఫ్తార్ ఇచ్చారు. గ్రామంలోని ముస్లింలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉప్పునుంతల: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలకు మండల కేంద్రంలోని మసీదు వద్ద శుక్రవారం సాయంత్రం మసీద్ ఇమామ్ ఎమ్‌ఏ గఫార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉపవాస దీక్షలు విరమించిన అనంతరం మసీద్ ఆవరణలో ముస్లింలు ఇఫ్తార్‌లో సహపంక్తి భోజనం చేశారు. బురాన్, జహంగీర్, సయ్యద్, అజ్మీర్, చాంద్‌పాష తదితరులు పాల్గొన్నారు.


కల్వకుర్తిలో ముస్లింలకు ఖర్జూర పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


ఉప్పునుంతలలో...

చలివేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

కొల్లాపూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రజావికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఆర్టీసీ ప్రయాణికులకు ఆయన నీటిని అందించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిజ్జ దశరథం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసిన కలమంద శేఖర్, బిజ్జ దశరథంను ఆయన అభినందించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు నరేందర్ రెడ్డి, కాటం జంబులయ్య, గాలియాదవ్, జాఫర్, చంద్రశేఖరాచారి, వేణు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా శివప్రసాద్

కల్వకుర్తి రూరల్: మండలంలోని తుర్కలపల్లికి చెందిన శివప్రసాద్‌ను బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా నియమించారు. మండలంలోని ఎల్లికల్‌లో నిర్వహించిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ శివప్రసాద్‌కు నియామక పత్రం అందజేశారు. తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని శివప్రసాద్ చెప్పారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిన నాయకులు

కల్వకుర్తి రూరల్: సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో శుక్రవారం ప్రారంభించిన అంబేడ్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కల్వకుర్తి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, ఎంపీపీ మనోహరా చెన్నకేశవులు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. వైస్ ఎంపీపీ గోవర్దన్, ఎంపీడీఓ ఆంజనేయులు, జనార్దన్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: హైదరాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు, బీఎస్పీ నాయకులు తరలివెళ్లారు. ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్, పార్వతమ్మ, ఆయా గ్రామాల మహిళ సంఘం సభ్యులను తరలించారు.

ఉప్పునుంతల: అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనడానికి మండలం నుంచి మహిళా సంఘాల సభ్యులు బయలుదేరి వెళ్లారు. ఎంపీడీఓ లక్ష్మణ్ రావు, ఐకేపీ ఏపీఎం సైదులు బాధ్యత తీసుకుని వారిని ఆర్టీసీ బస్సుల్లో తీసుకెళ్లారు.

తాడూరు: అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎంపీడీఓ గంగామోహన్ ఐకేపీ, ఏపీఎం తిరుపతయ్య ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి దళిత సంఘాల నాయకులు తరలివెళ్లారు.

రెండో పెళ్లి చేసుకున్న భర్తపై కేసు నమోదు

అచ్చంపేట రూరల్: రెండో పెళ్లి చేసుకున్న భర్తపై కేసు నమోదు చేశామని సిద్దాపూర్ ఎస్ఐ గురుస్వామి తెలిపారు. మండలంలోని శివారుతండాకు చెందిన గణపతితో సరిత అనే మహిళకు 8 ఏళ్ల కిందట వివాహమైంది. వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మగ సంతానం కోసం భార్యను మానసికంగా, శారీరకంగా వేధించాడు. అదే తండాకు చెందిన మరో మహిళతో ఈ ఏడాది జనవరిలో వివాహం చేసుకున్నాడు. ఈ విషయంపై భర్తను అడుగగా, ఈ నెల 9న కర్రతో తనను కొట్టాడని బాధితురాలు సరిత ఫిర్యాదులో పేర్కొంది. రెండో పెళ్లికి మామ, అత్త, బావ, ఆడపడుచు సహకరించారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది. సు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలియజేశారు.

దాడి సంఘటనలో..

బల్మూర్: తన భార్యను దూషిస్తున్న వ్యక్తిని ప్రశ్నించగా.. దాడి చేసి గాయపర్చాడని బాధితుడి ఫిర్యాదు మేరకు వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివానందంగౌడ్ తెలిపారు. మండలంలోని పోలిశెట్టిపల్లికి చెందిన బాబు భార్యను తన దాయది మల్లేష్ అసభ్య పదజాలంలో దూషించాడు. ఎందుకు దుషిస్తున్నావని ప్రశ్నించిన తనపై మల్లేష్ దాడి చేశాడని ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

16న కందికొండ రామస్వామి పురస్కార కార్యక్రమం

కందనూలు: కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కార కార్యక్రమం ఈ నెల 16న జిల్లా కేంద్రంలోని సింగిల్‌విండో సమావేశ హాల్‌లో నిర్వహించనున్నట్లు నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి వహీద్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతపురం జిల్లాకు చెందిన కవి ఉపాధ్యాయులు రాఘవేంద్ర రచించిన 'కల్లంచుల బువ్వ' కవిత్వానికి ఈ పురస్కారం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పురస్కారం కింద రూ.10 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం శాలువాతో సత్కరిస్తామని వివరించారు. కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎంపీ రాములు, ఎమ్మెల్సీ, ప్రజాకవి గోరటి వెంకన్న, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డి, సీపీఎం, సీపీఐ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని చెప్పారు.

నేడు గోవింద క్షేత్రంలో కల్యాణోత్సవం

కందనూలు: జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డులోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి (గోవింద క్షేత్రం)లో శనివారం వేంకటేశ్వర స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం సాయంత్రం 6.30 నిమిషాలకు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీదర్పల్లి విష్ణువర్ధన్ ఆచార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. భక్తులు సకాలంలో హాజరై స్వామి, అమ్మవారి కల్యాణోత్సవంలో పాల్గొనాలని కోరారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనంతో పాటు స్వామివార్లకు నివేదించిన తీర్థప్రసాదాలు వితరణ చేయనున్నట్లు చెప్పారు. వివరాలకు నంబర్ 7337313862 ను సంప్రదించాలని కోరారు.